APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 239 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, జులై 30, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## అధికారిక ముద్రతో కొత్త పట్టాదార్ పుస్తకాలు


**గత పాలకుల తప్పులను సరిదిద్దేలా నిర్ణయం**

**మదనపల్లి తరహా ఘటనలు జరక్కుండా చర్యలు**


**చట్టాల దుర్వినియోగం..చర్యలపై చంద్రబాబు సమగ్ర సమీక్ష**

**అమరావతి,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

పట్టాదారు పాస్‌పుస్తకాలపై తన బొమ్మ వేసుకుని తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడిన గత పాలకుడి తప్పులను సరిదిద్దుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తాత, తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులపై ఎవరి బొమ్మా ఉండకూడదన్నది ప్రజల అభిప్రాయ మన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాజముద్రతో కొత్త పాస్‌పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం తరహాలో అహంకారం, పెత్తందారీ పోకడలు ప్రజా ప్రభుత్వంలో ఉండబోవని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ.. వారి ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సోమవారం ఉదయం రెవెన్యూ రిజిస్ట్రేషన్ల శాఖలపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రెవెన్యూశాఖలో ప్రస్తుత పరిస్థితిపై అధికారులను ఆరా తీశారు. మదనపల్లె తరహా ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, గత ఐదేళ్లలో తెచ్చిన చట్టాలు, దుర్వినియోగమైన తీరును అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లలో రెవెన్యూ శాఖలో తీసుకువచ్చిన చట్టాలు, అవి దుర్వినియోగం అయిన తీరుపై అధికారులతో చర్చించారు. సంస్కరణల పేరుతో కొత్త చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానంపైనా సమీక్షించారు. పెరిగిన భూ వివాదాల నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం తీసుకురావాల్సిన చర్యలపై చర్చించారు. ల్యాండ్ గ్రాబింగ్‌ను అరికట్టడానికి కొత్త చట్టాలు తేవాల్సిన అవసరం ఉందా.. ఉంటే ఎలాంటి కొత్త చట్టాలు తేవాలనే అంశంపైనా అధికారులను ఆరా తీశారు. మరోవైపు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై సమావేశంలో ప్రస్తావించిన చంద్రబాబు.. భూ యజమానులకిచ్చే పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో భూ అక్రమాల ఆరోపణలపై, గత ఐదేళ్లలో రెవెన్యూ శాఖలో తీసుకువచ్చిన చట్టాలపై సమీక్ష నిర్వహించారు. పెరిగిన భూ వివాదాలను పరిష్కరించడంపైనా చంద్రబాబు పలు సూచనలు చేశారు. అక్రమంగా జరిగిన భూలావాదేవీలెన్ని నష్టపోయింది ఎంత?, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎన్ని ఎకరాలు వెళ్లాయి? పూర్తి డేటాతో వచ్చేవారంతో మరోసారి సమీక్షకు రావాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూసర్వే పేరుతో రాష్ట్రంలో 77లక్షల రాళ్లు పాతారని చెప్పిన అధికారులు వివరణ ఇచ్చారు.. విశాఖ, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరుల్లో అత్యధికంగా భూములపై ఫిర్యాదులు వచ్చాయని.. వాటిపై వచ్చేవారంలోగా పూర్తి డేటా కావాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పీలో త్వరలో కొత్తగా ల్యాండ్ పాస్‌బుక్‌ల పంపిణీ చేపట్టనున్నారు. పాస్‌బుక్‌లలో కొత్తగా క్యూఆర్ కోడ్‌ల ముద్రణ, యజమాని వివరాలతో పాటు క్యూఆర్ కోడ్‌లో రూట్‌మ్యాప్ కూడా ఉండేలా ఎ÷-లాన్ చేస్తున్నారు. 20కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త పాస్‌బుక్‌ల రూపకల్పన చేయనున్నారు. కాగా.. మదనపల్లి ఘటనపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ పెట్టారు. అధికారుల దర్యాప్తులో తేలిన అంశాలపై ఆరా తీశారు. బాధ్యులపై తక్షణమే చర్యలు ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో ఇద్దరు ఆర్డీఓలు, ఒక సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్ విధించారు. ఫైల్స్ దగ్ధం వెనుక ఉన్న పెద్దతలకాయాలపైనా దర్యాప్తునకు ఆదేశించారు.



## గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ



- ఏపి ప్రభుత్వం కీలక నిర్ణయం
- గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం
- వందరోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- జర్నలిస్టులకు తక్కువ ధరల్లో ఇళ్ల నిర్మాణం
- హౌజింగ్ సమీక్షలో చంద్రబాబు నిర్ణయం

7

## స్క్రాప్ షాపులో పేలుడు.. నలుగురు దుర్మరణం

**శ్రీనగర్,జూలై29(పీపుల్స్ మోటివేషన్) :**

జమ్ముకశ్మీర్ బారాముల్లా జిల్లాలో స్క్రాప్ డీలర్ షాపులో సోమవారం పేలుడు సంభవించి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. బారాముల్లా జిల్లా సోపోర్ పట్టణం షేర్ కాలనీలో స్క్రాప్ షాపులో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటన జరిగినప్పుడు కొందరు కార్మికులు ట్రక్కు నుంచి స్క్రాప్‌ను అన్‌లోడ్ చేస్తున్నారు. అక్కడికక్కడే ఇద్దరు చనిపోగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో తరువాత చనిపోయారు. మృతులు నజీర్ అహ్మద్ నద్రూ (40),అజిమ్ అష్రాఫ్ మిర్ (20) , ఆదిల్ రషీద్ భట్ (23). మొహమ్మద్ అజ్‌హర్ (25)గా గుర్తించారు. వీరంతా షేర్ కాలనీ నివాసులే. పేలుడుకు కారణమేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. ఫోరెన్సిక్ నిపుణులు ప్రమాదస్థలానికి వెళ్లారు.

## అకడమిక్ క్యాలెండర్ విడుదల

**రాజకీయాలకు అతీతంగా విద్యాలయాలు**

**అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశాలు**

**అమరావతి,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ 'అకడమిక్ క్యాలెండర్'ను విడుదల చేశారు. రాజకీయాలకు అతీతంగా పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన చేశారు. కాగా ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు మంత్రి లోకేశ్ ఆదేశాలు ఇచ్చారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అనంతరం ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకతీతంగా ఉంచాలని అధికారులకు స్పష్టం చేసినట్లు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల పదవీకాలం జూలైతో పూర్తయినందున ఆగస్టులో కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలని సూచించాను. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని నిర్ణయించాం. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి విధివిధానాలు ఖరారు చేయాల్సిందిగా సూచించానని అన్నారు.




## డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్

**డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుంది**

**ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్**

**ముంబై,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వినియోగదారులకు రిటైల్ చెల్లింపుల అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చిందని ఆర్‌బిఐ పేర్కొంది. ఇది లావాదేవీలను వేగంగా, మరింత సౌకర్యవంతంగా చేసిందని వెల్లడించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్‌తో డిజిటల్ కరెన్సీ రంగంలో ముందంజలో ఉంది. ఈ నేపథ్యంలో 2026 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో భారత్ డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం తెలిపారు. ప్రస్తుతం ఇది జీడీపీలో 10 శాతంగా ఉందన్నారు. 2023-24కి సంబంధించిన రిపోర్ట్ ఆన్ మనీ అండ్ ఫైనాన్స్ పరిచయంలో, ఆర్థిక రంగంలో డిజిటలైజేషన్ తదుపరి తరం బ్యాంకింగ్‌కు మార్గం సుగమం చేస్తుందని గవర్నర్ ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో డిజిటల్ విప్లవంలో భారత్ ముందంజలో ఉందని నివేదిక తెలిపింది. డిజిటల్ చెల్లింపులను వేగవంతం చేయడం ద్వారా దేశం ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా బయోమెట్రిక్ గుర్తింపు, యూన్ని÷డ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్, మొబైల్ కనెక్టివిటీ, డిజిటల్ లాకర్స్, డేటా షేరింగ్ రంగాల్లో దీని ప్రాముఖ్యత పెరిగిందని రిపోర్ట్ చెప్పింది. 2023లో భారతదేశంలో ఇంటర్నెట్ వ్యాప్తి 55 శాతంగా ఉంది. అయితే ఇటీవలి మూడేళ్లలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 199 మిలియన్లు పెరిగింది. భారతదేశంలో ఒక గిగాబైట్ (ఉః) డేటా ధర ప్రపంచంలోనే అతి తక్కువగా సగటున జీబీకి రూ. 13.32గా ఉందని తెలిపింది. దీంతోపాటు ఓపెన్ క్రెడిట్ ఎనేబుల్‌మెంట్ నెట్‌వర్క్, డిజిటల్ కామర్స్ కోసం ఓపెన్ నెట్‌వర్క్ సౌకర్యవంత మైన రుణాల కోసం పబ్లిక్ టెక్నాలజీ ఎ÷-లాట్‌ఫారమ్ వంటి కార్యక్రమాలతో డిజిటల్ లెండింగ్ ఎకోసిస్టమ్ బలోపేతం అవుతోంది రిపోర్ట్ తెలిపింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీలు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ÷నాన్షియల్ కంపెనీలతో (ఔఃఈఅ) లోన్ సర్వీస్ ప్రొవైడర్లుగా సహకరిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. ఆ క్రమంలో డిజిటల్ రుణాలను సులభతరం చేయడానికి ప్లాట్‌ఫారమ్‌లను కూడా నిర్వహిస్తున్నారని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అందుబాటు ధరల్లో ఆర్థిక సేవలను పొందేందుకు టెక్నాలజీ మరింత మెరుగు పడుతుందని గవర్నర్ అన్నారు. ఈ ఆవిష్కరణలన్నీ ÷నాన్షియల్ మార్కెట్లను మరింత సమర్థవంతంగా, సమీకృతం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఖీఃఎ తన 90 ఏళ్ల ప్రయాణం గురించి ప్రజలకు తెలియజేయడానికి ఐదు ఎపిసోడ్‌ల వెబ్ సిరీస్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఈ వెబ్ సిరీస్ దాదాపు మూడు గంటల పాటు ఉంటుంది. ఒక్కో ఎపిసోడ్ 25-30 నిమిషాలు ఉండనుంది. 1935లో ఏర్పాటైన ఆర్‌బీఐ ఈ ఏడాది ఏప్రిల్‌లో 90 ఏళ్లు పూర్తి చేసుకుంది. వీటిని జాతీయ టీవీ ఛానెల్‌లు ప్రసారం చేసే అవకాశముంది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మోడీ చెప్పే.. వికసిత భారత్ సాధ్యమా !

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. ఇప్పుడు నీతి ఆయోగ్ సహా ఎక్కడ చూసినా ఇదే నినాదం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కూడా ఇదే నినాదం పట్టుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. రాష్ట్రాల సహకారంతో ముందుకు వెళతామని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రకటించారు. నిజానికి ఏ ఒక్క విషయంలోనూ కేంద్రాని కి స్పష్టత లేదు. చంద్రబాబు కూడా ఎపికి నిధులు అందితే చాలని మిన్నకున్నారు. అలాగే బీహార్ సిఎం నితీశ్ కుమార్ కూడా అదే తోవలో ఉన్నారు. కానీ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఈ ఇద్దరూ గుర్తించడం లేదు. బడ్జెట్‌కు ముందే అనేక అంశాలపై చర్చించివుంటే సమస్యలు కొన్నయినా కొలిక్కి వచ్చేవి. మధ్యతరగతి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై నీతి ఆయోగ్‌లో చర్చించలేదు. నిరుద్యోగంపై చర్చించలేదు. జిఎస్టీ భారాలపై చర్చించలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ భారాలపై చర్చించలేదు. మరి నీతి ఆయోగ్‌లో చర్చించిందేమో చెప్పాలి. మధ్యతరగతి ప్రజలు ఒక్క ఫ్లాట్ కొనుక్కోవాలంటే జిఎస్టీ కనీసం ఏడెనిమిది నుంచి పది పన్నెండు లక్షలు కట్టాల్సి వస్తుంది. ఇంతగా పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమో చంద్రబాబు పరిశీలించి కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరోన్స్‌లపైనా ఆరేడు శాతం వరకు జిఎస్టీ వసూలు చేయడం దారుణం. పన్నులన్నీ కేవలం సంపన్నులే కడుతున్నారన్న దురాలోచన సరికాదు. ఈ వ్యవహారంలో చర్చ జరగాలి. ఇందుకు మద్దతు ఇస్తున్న పార్టీలు చర్చించాలి. వికసిత భారత్ పేరుతో గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నది నినాదాలకే పరిమితం అయ్యింది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. 30 కోట్‌అల మందిని పేదరికం నుంచి బయటపేసామని ప్రచారం చేసుకోవడం ప్రజలను వంచించడం ససరికాదు. 3కోట్ల మందికి ఇల్లు కట్టిస్తామని ప్రకటించడం కూడా సరికాదు. ఇండ్లు కొనుక్కునేలా పరిస్థితులు కల్పించాలి. ప్రజల కొనుగోలు చెందినప్పుడే గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతుందని గుర్తించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి ఇద్దరూ క్షేత్రస్థాయిలో ఒక్కో అంశంపై గ్రామాలవారీగా చర్చలో పాల్గొనాలి. అప్పుడు అసలు నిజాలు తెలుస్తాయి. ఢిల్లీలో కూర్చుని పథకాలు చేయడం, వాటిని ప్రజలపై రుద్దడం సరికాదు. అందుకే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటు న్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

# 31న గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

### త్రిపుర రాజవంశానికి చెందిన వ్యక్తి వర్మ

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో జార్ఖండగ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం రిలీవ్ అవుతున్నారు. రాధాకృష్ణ మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. రాధాకృష్ణన్ సహా మొత్తం 9 రాష్ట్రాలకు రాష్ట్రపతి గవర్నర్లను నియమించారు. ఇక రాధాకృష్ణ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చెప్పట్టనున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజ్ భవన్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ. కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఏడుగురిని కొత్తగా నియమించగా.. ముగ్గురిని ఓ చోటి నుంచి మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన గవ్నరర్‌గా నియమితులయ్యారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 – 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. ఃాజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది. అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించారు. యూపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈయన బరేలీ నుంచి వరుసగా 1989 నుంచి వరుసగా 2019 వరకూ (2009 – 2014 వరకూ మినహాయించి) గెలుపొందుతూ వచ్చారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తి కాగా.. అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది. కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగడ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కె.కైలాసనాథన్ నియమితులయ్యారు. ఈయన 1979వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన సీఎంలకూ ఆయన ప్రధాన ముఖ్య కార్యదర్శిగానూ వ్యవహరించారు. మొత్తం 11 సార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈయన పదవీ కాలాన్ని పొడిగించగా.. ఈ ఏడాది జూన్ 30తో పదవీకాలం పూర్తైంది. తాజాగా, ఆయన్ను పుదుచ్చేరి గవర్నర్‌గా నియమించింది.

# బిఆర్ఎస్ఎల్పీ విలీనం లేనట్లేనా

### మళ్లీ సైలెంట్ అయిన చేరికల వ్యవహారం
### స్థానిక ఎన్నికలతో గ్రామాలపై ఫోకస్

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**



కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం జరుగుతుందన్న ప్రచారం వెనక్కి పోయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. లేకపోతే ఎమ్మెల్యే చేరిక ఆగిపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినట్లుగా జరగడం లేదు. ఈ విసయంలో బిఆర్ఎస్ తీసుకున్న జాగ్రత్త చర్యలు ఫలించాయా అన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాకానీ పక్షంలో ఇప్పుడు చేరిన ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి చర్యలు ఉండబోతాయ న్నది కూడా ముఖ్యమే. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్‌తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిందని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్‌లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉండరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతో జరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరోమాట లేకుండా ఖండించేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా చేరికలు కాంగ్రెస్ అనుకున్నంత జోరుగా సాగలేదు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఐదు నుంచి పది కోట్లకు కొంటున్నామని అంత కంటే ఎక్కువ ఖరీదు పెట్టడం లేదని .. చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి తాము పార్టీలో చేరితే.. తామేదో డబ్బులకు అమ్ముడుపోయామన్నట్లుగా ప్రచారం చేయడం ఏమిటని వారు అసంతృప్తికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో చేశారో కానీ.. వచ్చిన ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరి అమ్ముడుపోయామన్న పేరు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయే పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పటికప్పుడు భిన్నంగా ఉంటాయి. అలాంటి పార్టీలో చేరాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితిని కల్పిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పుడు స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో చేరికలు వెనక్కి పోయాయని కూడా అంటున్నారు.

# గురుపూర్ణిమ సందర్భగా షిరిడికి భారీగా ఆదాయం


**షిరిడి,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు ఇటీవల భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీగా ఆదాయం సమకూరింది. గురుపూర్ణిమకు ఎక్కడెక్కడి నుంచి భక్తులు వచ్చి దర్శించుకుంటారు. సాయిబాబాను సుమారు 4లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారని షిర్డీ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష్ గాడిల్కర్ వెల్లడించారు. భక్తుల నుంచి సాయిబాబా ఆలయానికి దాదాపు రూ. 6.25 కోట్ల విరాళాలు వచ్చాయన్నారు. వీటిలో రూ.1.20 కోట్ల డొనేషన్లను సాయి మందిరంలోని కౌంటర్‌లో, రూ.2.53 కోట్ల డొనేషన్లను హుండీ ద్వారా సాయి భక్తులు అందించారని ఆయన తెలిపారు. మరో రూ.1.95 కోట్లను ఆన్‌లైన్, చెక్కులు, డీడీ ద్వారా భక్తులు సాయిబాబా ఆలయానికి ఇచ్చారని గోరక్ష్ గాడిల్కర్ చెప్పారు. రూ.8 లక్షలు విలువైన బంగారం, రూ.2.70 లక్షలు విలువైన 5 కేజీల వెండిని కూడా భక్తులు సాయిబాబా ఆలయానికి విరాళంగా అందించారన్నారు. గత మూడు రోజుల వ్యవధిలో 205 మంది సాయి భక్తులు రక్తదానం కూడా చేశారని ఆయన వివరించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । జూలై । 30 । 2024


## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి





**దేవనకొండ, జూలై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహొషువ డిమాండ్ చేశారు ఈ మేరకు ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ఈశ్వరయ్య గారికి వినతిపత్రం అందించిన మండల అధ్యక్షులు మరియు సీనియర్ లక్ష్మణ్ మద్దిలేటి మధు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేసి జీవో ఎంఎస్ నెంబర్ 55 ప్రకారము ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు ఒకటి నుంచి ఐదు తరగతులు ఒకే పాఠశాలలో నిర్వహించాలని తెలియజేశారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి



**డిల్లీ, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని సోమవారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలోని సవాళ్లు, సమస్యలు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. శబరి తెలిపిన సమస్యలు పరిష్కరించి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి.తనవంతు సహకారం అందిస్తానని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

## ఖండాంతరాలు దాటిన నంద్యాల శ్రీ జగజ్జననీ అమ్మవారి పూజలు

### అమెరికా భక్తులు అమ్మవారికి పుట్టింటి పట్టుచీర, సారే సమర్పన



**నంద్యాల, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలో వెలసిన జిల్లా, రాష్ట్రం, దేశ సరిహద్దులు ధాటి విదేశాలలోని భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీజగజ్జననీ అమ్మవారికి ఆషాడ మాసం పుట్టింటి పట్టుచీర, సారే సమర్పిస్తూ ప్రతిరోజూ వైభవంగా పూజలు జరుగుతున్నాయి. సోమవారం అమెరికా, గుంటూరు, ఒంగోలు, వినుకొండ, ప్రొద్దుటూరు, ఆళ్లగడ్డ, విజయవాడ, కర్నూలు నుంచి భక్తులు తరలివచ్చి శ్రీ జగజ్జనని అమ్మవారికి పుట్టింటి పట్టుచీర సారె సమర్పించారు. విధేశీ మహిళా భక్తులు తెలుగు సంప్రదాయం పద్ధతిలో శ్రీ జగజ్జననీ అమ్మవారికి విశేష పూజలు చేసి తమ మొక్కలు తీర్చుకున్నారు. దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ సభ్యులు భక్తులకు ఆలయ ప్రాంగణంలో వసతి, భోజనం ఏర్పాట్లు చేశారు.

# అనాధలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జనసేన సైనికులు


**దేవనకొండ, జూలై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

హలహరివి మండలం గూల్యం గ్రామానికి చెందిన అనాధలైన ముగ్గురు బాలికలకు దేవనకొండ మండలానికి చెందిన జనసేన పార్టీకి చెందిన జనసేన సైనికులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నెలరోజుల క్రితం తల్లిదండ్రులు కోల్పోయిన ఈ బాలికలకు ఎటువంటి ఆధారం లేక బిక్కుబిక్కుమంటు జీవనం గడుపుతున్నారు. వీరికి దేవనకొండ మండలానికి చెందిన తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ అయిన కె ఉచ్చిరప్ప, దేవనకొండ మండలాన్ని చెందిన సైనికులు రామాంజనేయులు,హరికృష్ణ,శ్రీకాంత్,ఈ నలుగురు.అనాధ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఉచ్చిరప్ప తెలిపారు. తండ్రి పింజరి కాసిం సాహెబ్ నాలుగేళ్ల కిందటే చనిపోయారు.తల్లి షేక్మమ్మ గత నెల రోజుల క్రితమే షేక్ అమ్మ అనారోగ్యంతో మరణించింది. వీరు మరణించడంతో తల్లిదండ్రులు లేని అనాధలుగా మిగిలిపోయారు. వీరి మొదటి కుమార్తె మానసిక శారీరక వికలాంగులుగా జీవనము చేస్తున్నది. రెండవ కుమార్తె 10 సంవత్సరాలు, మూడవ కుమార్తెను ఎనిమిది సంవత్సరాలు వీరి బ్రతుకు కడు దుర్భరంగా తయారైంది. అనాధలుగా మిగిలిన ఈ పిల్లలను కనికరించి మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయాన్ని అందించాలని హెడ్మాస్టర్ ఉచ్చేరప్ప తెలిపారు.



# నేటితో ముగిసిన శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు





### జీవీకే సొంత నిధులతో స్వీట్స్ పంపిణీ

**యు కొత్తపల్లి/ పిఠాపురం, జూలై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం(ఎన్ఈపీ) ప్రవేశపెట్టి నాలుగేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో వారం రోజులు స్కూళ్లలో వారోత్సవాలు నిర్వహించారు 22 నుంచి ఈ నెల 29 వరకు శిక్షా సప్తాహ్ పేరుతో పలు స్కూళ్లలో కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా ఈ వారం రోజులు బోధన సామగ్రి ప్రదర్శన క్రీడాంశాలపై పోటీల్లో నిర్వహించడం, ప్రాధాన్యత గణితంలోని సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాల అభివృద్ధి భిన్నత్వంలో ఏకత్వం భావాన్ని పెంపొందించడం, ప్రత్యేక సాంస్కృతిక విధుల్లో సాంకేతిక అభివృద్ధిని గుర్తించేలా చర్చించడం.పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర, మొక్కలు నాటడం ఇటువంటి ప్రోగ్రాలు ఈ వారం రోజులు చేశామని ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని వారు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మధ్యన భోజనంలో విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు జనసేన పార్టీ నాయకులు గంట విజయ్ కుమార్(జీవీకే) తన సొంత నిధులతో యు కొత్తపల్లి బాయ్స్ హై స్కూల్ మరియు ఉప్పాడ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నెంబర్ వన్ సూరడ పేట ప్రాథమిక పాఠశాల నెంబర్ 2 విద్యార్థులకు జీవీకే ఇచ్చారు. ముఖ్యఅతిథిగా తెలగం శెట్టి వెంకటేశ్వరరావు మరియు ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరిజాన్ వంక కొండబాబు మడద రవి తిక్కాడ తాతారావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని ఉపాధ్యాయులను పూజించాలని నేటి బాలలే రేపటి పౌరులని వారు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అభివృద్ధి చెందాలని వారు తెలిపారు.

## మినుము పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

### మినుము పంటలో తెగుళ్లు నివారణకు రైతులకు సూచనలు

**చెన్నూరు, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నూరు మండలం ముళ్ళపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన మినుము పంటను మండల వ్యవసాయ అధికారి.కె. శ్రీదేవి. అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్. సి ఇందిరా తెగుళ్లు సోకిన మినుము పంటను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి రైతులకు పలు సూచనలు చేశారు. పంటలో మచ్చల పురుగు ఉద్ధృతి ఉందని నివారణ కొరకు 35 రోజుల వయసు ఉన్న పంటకు ముందు జాగ్రత్తగా వేప నూనె ఐదు మిల్లీ. ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మొగ్గ పూత దశలో ఉన్నప్పుడు పిల్ల పురుగులు ఆశించే అవకాశం ఉందని వెంటనే పురుగు ఉన్న పూలు కాయలు చేతితో ఏరువేసి వాటిని నాశనం చేయాలన్నారు. నివారణకు ద మోడీ కార్బో ఒక లీటర్ నీటితో ఏసి పెట్ లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు పొలం గట్ల వెంబడి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. నివారణ చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ సిబ్బంది స్వర్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలకు దూరంగా పందులు పెంచుకోవాలి..... అధికారుల హెచ్చరిక

**చెన్నూరు, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలోని గ్రామాలకు దూరంగా పందులను పెంచుకోవాలని స్థానిక అధికారులు పందుల పెంపకం దారుల ను హెచ్చరించారు.చెన్నూరు ఎమ్మార్వో కార్యాలయంలో మండలం ఎంపీడీవో ఎస్సై ఎమ్మార్వో మరియు విస్తరణ అధికారి సమక్షంలోసోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ స్థానిక పందుల పెంపకం దారులకు హెచ్చరిక జారీ చేశారు .ఈ సమావేశంలో స్థానిక అధికారులు మాట్లాడుతూ పందుల పెంపకం దారులు గ్రామాలకు దూరంగా తగు జాగ్రత్తలతో పందుల పెంపకం చేపట్టాలని వారికి తెలియజేశారు అట్లే పందులు గ్రామాలలోకి రాకుండా తగువిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.ఇటీవల పలు వార్తాపత్రికల్లో పందుల పెంపకం దారులపై గ్రామాల్లో పందుల స్వైర విహారం వంటి వార్తలు ప్రచురితం కావడంతో స్థానిక అధికారులు పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వడం జరిగింది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా మహాసభలు

## సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు సత్కారం

**విశాఖపట్నం, జూలై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) విశాఖపట్నం జిల్లా మహాసభలు గోపాలపట్నంలోని కుమారి కల్యాణ మండపంలో సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావును యూనియన్ నాయకులు, సభ్యులు సత్కరించారు. 2001-02 సంవత్సరాల్లో నిమ్మరాజు విశాఖలో ఆంధ్రభూమి బ్యూరో చీఫ్ గా పనిచేశారు. అదేకాలంలో యూనియన్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. యూనియన్ సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ కన్వీనర్ గా విశాఖ అర్బన్ కమిటీని ఏర్పాటు చేసి, అప్పట్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్స్, నాన్ జర్నలిస్ట్స్ ఇళ్లస్థలాల సమస్యలను నాటి జాయింట్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లి, కొంతమేర పరిష్కారానికి కృషి చేశారు. జర్నలిస్టులపై దాడులు జరిగినపుడు అప్పటి నగర పోలీస్ కమిషనర్ ఎ.కె ఖాన్ దృష్టికి తీసుకెళ్లి దోషులకు శిక్షపడేలా చేశారు. ఆంధ్రజ్యోతి పత్రిక మూతబడిన సందర్భంలో జర్నలిస్టులు, ఉద్యోగులకు మద్దతుగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు ఆంధ్రభూమిలో నిమ్మ రాజుతో కలిసి పనిచేసిన, నాడు కొత్తగా నియమితులై నేడు వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు పలువురు నాటి మధుర జ్ఞాపకాలను ఓసారి మననం చేసుకుంటూ చలపతిరావును అభినందించారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రస్తుత అదనపు డైరెక్టర్ ఎల్.స్వర్ణలత నాడు డిప్యూటీ డైరెక్టర్ గా జర్నలిస్టు మిత్రులకు ఎంతో తోడ్పాటు అందించారని ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ మహాసభల్లో ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు కార్యవర్గ సభ్యుడు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు ఏచూరి శివ, సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ, జిల్లా మాజీ అధ్యక్షుడు కే రాము, విశాఖ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామచంద్రరావు, కె.చంద్రమోహన్, కోశాధికారి కిల్లి ప్రకాశరావు, స్థానిక నాయకులు వాల్మీకి నాగరాజు, డి.హరనాథ్, జి.అచ్యుతరావు, కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




# జెసీ కి మరియు డిఆర్ఓ జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని వినతి పత్రం అందజేసిన ఏవీఎస్ నాగరాజు లక్కు కార్తీక్






**నంద్యాల, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కి జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏదైతే గత ప్రభుత్వము జీవో నెంబర్ 77ను తీసుకువచ్చి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లేకుండా చేసింది. ఆ ప్రభుత్వ ఆలోచిత నిర్ణయం వలన రాష్ట్రంలో అనేక మంది పేద విద్యార్థులకు పీజీ విద్య దూరం అయింది. కావున ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు హామీ ఇచ్చారు. 2024 - 25 ఈ విద్యా సంవత్సరం నుండే పీజీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని విద్యార్థులు పక్షాన ఆంధ్ర విద్యార్థి సంఘం కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు నియోజకవర్గ కన్వీనర్లు వంశీ, పవన్ నరసింహ, మహేష్, దస్తగిరి రాఘవ పాల్గొన్నారు.

# కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ, సింగరేణి బొగ్గుగనుల శాఖ మంత్రులతో సమావేశమైన ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి






**డిల్లీ, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ లోని సమస్యలు పరిష్కరించాలని, రాయలసీమ లో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల పార్లమెంట్ పరిధిలో బొగ్గు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై సోమవారం కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరి, సింగరేణి బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి లను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్. బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి సమస్యల వినతి పత్రాలు అందించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు సమస్యల పరిస్కారానికి సానుకూలంగా స్పందించినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి తెలిపారు.

# కేంద్రీయ విద్యాలయంలో భరతనాట్య శిక్షణాశిబిరం



**కర్నూలు, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు కేంద్రీయ విద్యాలయంలో జూలై 29వ తేదీన భరతనాట్య శిక్షణాశిబిరం జయప్రదంగా జరిగింది. సంఘటన్ ఆదేశాల మేరకు రూట్స్ టు రూట్స్,ఢిల్లీసంస్థ వారు ఈ శిక్షణా శిబిరం నిర్వహించారు. భారతీయ కళల పట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతీయ సాంస్కృతిక వారసత్వమును అందిపుచ్చుకొని, కళానైపుణ్యాలను పెంచుకోవాలని ప్రిన్సిపాల్ పాయల్ ప్రియదర్శిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శిక్షణలో భాగంగా ప్రదర్శించిన నాట్య భంగిమలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోఆర్డినేటర్ రంగన్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.




# విపక్ష నేత జగన్ పెద్ద అబద్దాల కోరు

## వైసీపీపై మండిపడ్డ వర్ల రామయ్య

**అమరావతి,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

జగన్ రెడ్డి ఒక పెద్ద అబద్దాల కోరు అంటూ...టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మరోసారి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్పై మండిపడ్డారు. అధికారం ఉన్నప్పుడు జగన్ ఇంత గగ్గోలు పెట్టలేదని, నేడు ఏం చేసైనా పోగొట్టుకున్న అధికారం పొందాలని అతిగా ఆవేశపడుతున్నాడని మండిపడ్డారు. 31 రాజకీయ హత్యలు అని అబద్దాలు చెప్పడం అవగాహన లేని మాటలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 31 రాజకీయ హత్యలు ఎక్కడ జరిగాయో ధైర్యం ఉంటే పేర్లు చెప్పాలని ఆయన నిలదీశారు. జగన్ రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అవినీతి సంపాదన ఉందని ఢిల్లీకి ఎగేసుకుపోతారా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి తప్పుడు పేరు పెట్టారు... వైఎస్ గోబెల్స్ రెడ్డి అని పేరు పెట్టి ఉండాల్సిందని విమర్శలు చేశారు. ఢిల్లీకి వెళ్లి ఏదో చేయాలని చూశాడని, కానీ అభాసు పాలయ్యాడని వర్ల రామయ్య మండిపడ్డారు. ఏ2 ఎక్కడ ఉన్నాడో తెలియదు.. సజ్జల ఎటు పోయాడో తెలియదు. మీ పాలనను గుర్తుచేసుకోండీ. 11 కేసుల్లో ఛార్జ్ సీట్లు ఎదుర్కొంటున్న వ్యక్తి మీరు. రూ.43 వేల కోట్లు కొట్టాశారని సీబీఐ చెప్పింది. అందుకే 16 నెలలైనా బెయిల్ రాలేదు. నేటికీ ప్రతి శు క్రవారం కోర్టుకు వెళ్లాలి. అబద్దాలు చెప్పి కోర్టులను మభ్యపెట్టి మాయ చేసి కోర్టులకు వెళ్లకుండా ఎగ్గొట్టి నీతులు వల్లిస్తారా?. మీ కంటిలోని దూలాన్ని పెట్టుకుని ఎదుటి కంటిలోని నలుసు కోసం పాకులాడుతున్నారా?. అధికారం పోయి 50 రోజులు అయినా మీ మీద ఉన్న కేసులపై ఎందుకు కోర్టులకు హాజరు కావడంలేదు. 11 కేసుల్లో ఛార్జిషీట్లు ఎదుర్కొంటూ. కోట్ల రూపాయల ప్రజాధనం కొట్టేసిన మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు. జగన్ రెడ్డి క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలి. కోర్టులో నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలి. సామాన్యులు విచారణకు రాకుండా ఉంటే చట్టం ఊరుకుంటుందా? అలాగే జగన్ రెడ్డి కేసులను న్యాయస్థానం సమీక్షించి చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య అన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । జులై । 30 । 2024



# జనసేన పార్టీలోకి 200 కుటుంబాలు చేరికలు





**దేవనకొండ, జూలై 28 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ కాలనీలో జనసేన నాయకులు బంగి చంటిబాబు ఆధ్వర్యంలో శనివారం భారీగా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప పాల్గొన్నారు. విద్యాపరంగా మండలం పూర్తిగా వెనకబడిందన్నారు జిల్లాలో అతిపెద్ద మండలం అయిన దేవనకొండ మండలంలో మోడల్ స్కూల్, డిఎన్టి హాస్టల్ , ఆట స్థలం లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు సమస్యలు పరిష్కరించేందుకు గ్రామంలో ఉన్న పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. జన సైనికులంతా తప్పనిసరిగా జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వంను నమోదు చేసుకోవాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టినట్లు వివరించారు.

జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందన్నారు. ఈ అవకాశాన్ని నాయకులు, జనసైనికులు, వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఏ పార్టీలో లేని విధంగా రూ. 5 లక్షల బీమా, 50 వేల మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అందిస్తుందన్నారు. బంగి చంటిబాబు అధ్యక్షతన ఎస్సీ కాలనీలో 200 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరాయి. వీరందరికీ నియోజకవర్గ ఇంచార్జ్ వెంకప్ప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చిన కార్యకర్తలందరికీ భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారందరూ కూడా సభ్యత నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజే రంగస్వామి, ముక్కెళ్ల గబ్బర్ సింగ్ ,ముత్యాల పరశురాముడు, బళ్లారి శివ, ముత్యాల రాముడు, బంగి మల్లయ్య, ప్రసాద్, గోరంట్ల, వాటర్ ప్లాంట్ బాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదోని జాప్ డివిజన్ మహాసభ జయప్రదం






**ఆదోని, జూలై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆదోని పట్టణంలో సోమవారం రెడ్డి ఫంక్షన్ హాల్ నందు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డివిజన్ మహాసభ ఘనంగా జయప్రదం చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రవి తేజ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు యం.ఎల్.సి డా . మధుసూదన్ , బి.జె. పీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి ,బాపురం రామకృష్ణ , మధుసూదన్ గారు మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర కలిగిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆవిర్భావం నుండి నిత్యం జర్నలిస్టుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేస్తూనే ఉంది కాలాను గుణంగా మీడియాలో చోటు చేసుకుంటున్న సమూల మార్పుల అనుగుణంగా జర్నలిస్టులకు బంగారు భవిష్యత్తు కల్పించే దిశగా రాష్ట్రవ్యాప్తంగా స్వరం చట్టసభల్లో వినిపించేలా మహాసభలు నిర్వహణ చేపట్టడం నిజంగా హర్శించదగ్గ విషయం అని కొనియాడారు .ఇందులో భాగంగా ఆదోనిలో సోమవారం మహాసభ జరిగింది. ఈ సభకు కర్నూలు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజా నరేష్ కుమార్ యాదవ్ ,సునీల్ కుమార్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్దాల ప్రకటనలు

### సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం
### సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా ముఖ్యమంత్రి సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్క దారి పట్టిస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తామని అన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక ఇచ్చినా మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారని ధ్వజమెత్తారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారని ఆక్షేపించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారని అన్నారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారని అన్నారు. ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారని ఏకిపారేశారు. పోతిరెడ్డిపాడుపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తాము పదవుల కోసం పెదవులు మూసుకున్నామని రేవంత్ తమపై ఆరోపణలు చేశారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడుపై జీఓ రాకముందే తాము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగామని స్పష్టం చేశారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అనే విమర్శించారు. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే తాము రాజీనామా చేశామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని ఆక్షేపించారు. రేవంత్ లాంటి వారు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయని చెప్పారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శలు చేశారు.ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు ఇప్పుడేం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి , మల్లు భట్టి విక్రమార్క , ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఎర్ఎస్ ను ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారని అన్నారు. ఇప్పుడేం చేస్తున్నారని అన్నీ ద్వంద్వ ప్రమాణాలేనని ఆరోపించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు ఏ పార్టీనైనా ఒప్పించారా అని నిలదీశారు. రుణ మాఫీపై రేవంత్ ది గోబెల్స్ ప్రచారం చేశారని దుయ్యబట్టారు. రూ.31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని రూ.25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

### నేటినుంచి లక్షన్నర రుణాల జమ
### ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ
### సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

## నగర అభివృద్దికి నిధులు సరిపోవు: వివేకా

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ సరిపోదని కుత్బుల్లాపూర్ భారాస ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. గతంలో చాలా కాలనీలను వరద ముంపు నుంచి కాపాడగలిగామన్నారు. ప్రస్తుతం 17 ప్రాంతాల్లో డేంజర్ జోన్‌లో ఉన్నాయన్న ఆయన.. కొత్త ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అయిపోందని, ఇకనైనా పనులపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నాళాలు ఉప్పొంగి నీరు ఇళ్లలోని చొచ్చుకొచ్చే ప్రమాదముందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి మద్యం టెండర్లలో 15శాతం రిజర్వేషన్లు కల్పించారన్న ఆయన.. వారికి న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లను 15 శాతం నుంచి 30శాతానికి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నెలరోజులపాటు పుష్కరిణి మూసివేత

### బ్రహ్మోత్సవాల కోసం మరమ్మత్తులు

**తిరుమల,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీవారి పుష్కరిణిని నెల రోజులపాటు మూసివేయనున్నారు. ఆగస్టు1 నుంచి 31వరకు పుష్కరిణిని మూసివేస్తారు. శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టనున్నారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదని టీటీడీ అధికారులు తెలిపారు. సాధారణంగా స్వామి పుష్కరిణిలో నీరు నిల్వ ఉండే అవకాశం లేదు. పుష్కరిణిలోని నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం చొప్పున నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగిస్తారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక నెల రోజుల పాటు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్న చిన్న మరమ్మతులను పూర్తి చేస్తారు. పుష్కరిణి మరమ్మతుల కోసం మొదటి పది రోజుల పాటు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తి చేస్తారు. చివరి పది రోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు.

## ఆగస్ట్2న పదోన్నతి ఉపాధ్యాయులతో సిఎం భేటీ

### ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన 30వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశం కానున్నారు. ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న సమావేశం ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, ఆయాశాఖల కార్యదర్శులు శ్రీధర్, బుర్ర వెంకటేశం, హరిచందన, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్దసంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో సీఎం నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు 2న సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు రైన్ ప్రూఫ్ టెంట్స్ వేయించాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావాల్సిన మంచినీరు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

## లోక్‌సభలో విప్‌గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభలో తమ పార్టీ తరఫున చీఫ్ విప్, విప్‌లను భాజపా నియమించింది. చీఫ్ విప్, 16మంది విప్‌లను నియమించినట్లు భాజపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. చీఫ్ విప్‌గా డా.సంజయ్ జైశ్వాల్‌ను నియమించగా.. విప్‌లుగా తెలంగాణకు చెందిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు పలువురిని నియమించింది. విప్‌లుగా నియమితులైన వారిలో భాజపా ఎంపీలు దిలీప్ సైకియా, గోపాల్‌జీ ఠాకూర్, సంతోష్ పాండే, కమల్‌జీత్ షెరావత్, ధావల్ లక్ష్మణ్‌భాయి. పటేల్, దేవుసిన్హ్ చౌహాన్, జుగల్ కిశోర్ శర్మ, కోట శ్రీనివాస్ పుజారి, సుధీర్ గుప్తా, స్మిత ఉదయ్ వాఘ్, అనంత నాయక్, దామోదర్ అగర్వాల్, సతీశ్ కుమార్ గౌతమ్, శశాంక్ మణి, ఖగెన్ ముర్ము నియమిస్తున్నట్లు భాజపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయం కార్యదర్శి డా.శివ్ శక్తినాథ్ బక్షి ఓ ప్రకటన విడుదల చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రైతుల సమస్యలను మీ రాష్ట్రాల్లో తీర్చండి

**పార్లమెంటులో మాట్లాడడం కాదు..ఆచరించండి**

**రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సోమవారం పార్లమెంట్‌లో రైతు సంక్షేమంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రైతు సంక్షేమంపై రాహుల్ గాంధీ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ చెప్పిన మాటలు తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలపై రాహుల్ ఎందుకు మాట్లాడట్లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు, వారి సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చింది. వీటిల్లో రైతులు, కౌలు రైతులకు రూ.15,000 , వ్యవసాయ కూలీలకు రూ. 12,000 , మద్దతు ధరపై బోనస్‌గా రూ.500 ఇస్తామని ప్రగల్భాలు పలికారు. వీటిలో ఏ ఒక్క హామీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయట్లేదని, వీటిని అమలు చేసే దిశగా ముందు రాహుల్ దృష్టి సారించాలని కిషన్ రెడ్డి చురకలంటించారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిర్లక్ష్యం చేసిన సంగతి గుర్తుచేశారు. 2013లో పార్లమెంట్ సాక్షిగా యూపీఏ ప్రభుత్వ హయాంలో చెప్పిన మాటలు మర్చిపోయారా? స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ఆమోదించలేమని అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్ సభా వేదికపై చెప్పిన సంగతి గుర్తులేదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కనీస మద్దతు ధరను అందించడం మార్కెట్ అవకతవకలకు దారితీస్తుందని, ఉత్పత్తి వ్యయానికి మధ్య యాంత్రిక అనుసంధానం కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఉత్పాదకతను కలిగిస్తుందని అప్పటి యూపీఏ ప్రభుత్వం పేర్కొనలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరును ప్రజలు, రైతులు నమ్మే స్థితిలో లేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ రైతులకు చట్టబద్ధంగా ఎంఎస్‌పి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందిస్తూ కిషన్ రెడ్డి యూపీఏ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2004 నవంబర్ 18న ప్రొఫెసర్ ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలో 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ (ఎన్‌సిఎఫ్)' ఏర్పడిందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు గుర్తు చేశారు. సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీస మద్దతు ధర 50 శాతం అధికంగా ఉండాలని స్వామినాథన్ కమిటీ అప్పట్లో సిఫార్సు చేసింది. ఇది సగటు ఉత్పత్తి వ్యయం కంటే ఎక్కువ. అయితే నాడు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దీనిని పక్కన పెట్టిందనేది నిజం కాదా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. 2013లో డిసెంబర్ 10న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలలో అప్పటి కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్ పవార్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ ఇదే పార్లమెంటులో ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. యూపీఏ నేతృత్వం లోని ప్రభుత్వం రైతులపై జాతీయ కమిషన్ సిఫారసులను ఆమోదించేది లేదని స్పష్టం చేసింది. స్వామినాథన్ కమిషన్ నివేదికలో ఇచ్చిన సిఫార్సును నాటి ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే ప్రధాని మోదీ అధికారంలోకి రాగానే ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని కమిటీ సిఫార్సులను అమలు చేశారు. ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కనీస మద్దతు ధర అమలు చేస్తున్నారు. దీంతో పాటు ఆయా పంటల ఎంఎస్పీని ఎప్పటికప్పుడు పెంచుతున్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు. యావత్ ప్రపంచానికి గర్వకారణమైన వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్, ఆయన సిఫార్సులను కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అగౌరవపరిచిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కానీ ప్రధాన మోదీ అలా చేయలేదనన్నారు. స్వామినాథన్ సిఫార్సులను స్వీకరించి, ఆయనకు తగిన గౌరవాన్ని అందించినట్లు తెలిపారు. ఇటీవలే స్వామినాథన్‌ను భారతరత్న పురస్కారం అందించి వ్యవసాయ రంగాన్ని సత్కరించినట్లు తెలిపారు.

# నిధుల కొరతలో మున్సిపాలిటీలు: ధన్‌పాల్

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నిజామాబాద్ అర్బన్ భాజపా ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలనెలా నిధులు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్నా.. రాష్ట్రం ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. వాటి దాడుల వల్ల పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలి. రీజనల్ రింగ్ రోడ్డు కోసం కేంద్రం రూ.26వేల కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలి. కొత్త ప్రభుత్వం వచ్చాక నిజామాబాద్ అర్బన్‌లో 100 మీటర్ల రోడ్డు కూడా పూర్తి కాలేదు. కొడంగల్‌కి ఇచ్చిన నిధుల్లో 10శాతం నిజామాబాద్‌కు ఇస్తే అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# లోకేశ్ చొరవతో ఇంటికి చేరిన బాధితుడు

**గల్ఫ్ నుంచి క్షేమంగా సొంతూరికి చేరిక**

**కోనసీమ,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుద్దామన్న ఆశతో గల్ఫ్ వెళ్లి.. ఏజెంట్ చేతిలో మోసపోయిన వీరేంద్ర కుమార్ క్షేమంగా ఇంటికి చేరాడు. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడికి చెందిన వీరేంద్రను ఏజెంట్ మోసం చేయడంతో.. సౌదీ అరేబియాలోని ఎడారిలో ఒంటెల మధ్య ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 15 రోజులు పాటు ఎడారి మధ్యలో, కనీసం తాగునీరు లేక అవస్థలు ఎదుర్కొన్నాడు. తాను సౌదీలో పడుతున్న ఇబ్బందులను సెల్ఫీ వీడియో తీసి.. తన మిత్రుడికి పంపగా.. అతడు మంత్రి లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు. దీంతో స్పందించిన లోకేశ్.. వీరేంద్రను స్వదేశానికి రప్పించేందుకు సాయం చేశారు. అక్కడున్న తెదేపా ఎన్నారై విభాగంతో మాట్లాడి.. అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 26న హైదరాబాద్ చేరుకున్న వీరేంద్ర.. సోమవారం తన స్వగ్రామానికి వెళ్లాడు. మంత్రి లోకేశ్ చొరవతోనే తాను ఇంటికి క్షేమంగా చేరుకోగలిగానని ఆనందం వ్యక్తం చేశాడు.

# కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్

**తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు**

**న్యూఢిల్లీ,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

సీబీఐ దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ పాలసీ కేసులో రెగ్యులర్ బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వరాదని సీబీఐ వాదించింది. తమ విచారణ లో కొత్త విషయాలు వెలుగుచూశాయని, వాటిని కొత్త ఛార్జిషీటులో ప్రస్తావించామని, రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఉదయం దానిని దాఖలు చేసామని కోర్టుకు విన్నవించింది. తమ విచారణలో కేజ్రీవాల్‌పై మరికొన్ని సాక్ష్యాలు వెలుగు చూశాయని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. కేజ్రీవాల్ సహా ఆరుగురు వ్యక్తుల పేర్లు ఛార్జిషీటులో నమోదు చేసినట్టు అడ్వకేట్ డీపీ సింగ్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇందులో ఐదుగురిని ఇంకా అరెస్టు చేయలేదని అన్నారు. పి.శరద్ చంద్ర రెడ్డి, దుర్గేష్ పాఠక్, వినోద్ చౌహన్, ఆశిష్ మాథుర్,అమిత్ అరోరా పేర్లు కొత్త ఛార్జిషీట్‌లో చోటుచేసుకున్నట్టు తెలిపారు. కంప్యూటర్ లో సేవ్ చేసేందుకు ఎక్సైజ్ పాలసీ కాపీని విజయ్ నాయర్ తెచ్చినట్టు మనీష్ సిసోడియా కింద ఉండే ఐఏఎస్ అధికారి సి.అరవింద్ సాక్ష్యమిచ్చారని, ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ కూడా ఉన్నట్టు చెప్పారని, దానిని బట్టి ఈ కేసులో కేజ్రీవాల్ ప్రత్యక్ష ప్రమేయం ఉందనే విషయం తెలుస్తోందని సీబీఐ న్యాయవాది వాదించారు. మంత్రివర్గం నేతగా ఎక్సైజ్ పాలసీపై కేజ్రవాల్ సంతకం చేశారని, కేసులో ప్రధాన సూత్రధారి ఆయనేనని పేర్కొన్నారు. కాగా, సీబీఐ న్యాయవాది వాదనను కేజ్రీవాల్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తోసిపుచ్చుతూ, ఢిల్లీ ముఖ్యమంత్రిపై ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యం లేదన్నారు. విజయ్ నాయర్ ప్రధాన నిందితుడిగా సీబీఐ చెబుతోందని, అయితే సీబీఐ కేసులో ఆయనకు చాలా కాలం క్రితమే బెయిల్ వచ్చిందని వాదించారు. కేజ్రీవాల్‌ను కేసులో 'సూత్రధారి'గా సీబీఐ వాదిస్తు?న్నప్పటికీ దానిపై మాట్లాడటం లేదని అన్నారు. 2021లో పాలసీని పబ్లిష్ చేశారని, ఎక్సైజ్ పాలసీ సంస్థాగత నిర్ణయమని చెప్పారు. ఈకేసులో సీబీఐ వద్ద ఎలాంటి ప్రత్యక్ష సాక్షాలు లేవని, స్వాధీనం చేసుకున్నవి కూడా ఏమీ లేవన్నారు. ఇదొక రూమర్ మాత్రమేనని వాదించారు.

# హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దారుణం

**పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది**

**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్**

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఏసీపీ ర్యాంక్ అధికారి నాకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కోసం డబ్బులు అడిగారు. పీఎస్ కోసం మమ్మల్ని డబ్బులు అడగటం ఏంటి. మీకు వచ్చే మామూళ్లు, లంచాలు ఏమయ్యాయి. ఆ డబ్బులు అయిపోయాయా? వాటితో మీరు పోలీస్ స్టేషన్ కట్టుకోలేరా? ఇదేంటో స్పీకర్ గారు మీరే చెప్పండి. ప్రభుత్వం ఇలాంటి పనులపై ఫోకస్ చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. ఇదే విషయంపై అసెంబ్లీలో హరీష్ రావు, నేను మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రులు చెబుతున్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు అయ్యాయి. ఇంటి ముందు నిల్చున్న వారిని కొట్టడం కాదు. నేరస్తులను, దొంగలపై ప్రతాపం చూపించండి. నేరస్థులను పట్టుకోవడం టాస్క్ ఫోర్స్ పోలీసుల పని కానీ, వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద, అది కూడా ఇంటి ముందు నిల్చున్న వారిపై లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ, పగటి పూట పడుకుంటున్నారా. అందుకే నగరంలో పగటిపూట హత్యలు జరుగుతున్నాయని' అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది. నగరంలో ఎటు చూసినా నేరాలు ఘోరాలు జరుగుతున్నాయి. నగరంలో లా అండ్ ఆర్డర్ పై ఆరోపణలు చేయగా, అంతా ఓకే అని చెబుతున్నారు. మంత్రి అలాంటిదేమీ లేదని చెప్పిన మరుసటి రోజే నగరంలో మూడు హత్యలు జరిగాయంటే ఏమని అర్థం చేసుకోవాలి. ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం సమస్య వస్తే, బయటకు వస్తే పోలీసులు కొడుతున్నారు. కొట్టారని బయటకు రాకుండా ఇంట్లోనే కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగులు అయితే అర్ధరాత్రి వేళ ఇంటికి వెళ్తారు, వారిపై సైతం వివరాలు కనుక్కోకుండా లాఠీ ఛార్జ్ చేస్తున్నారని పోలీసులపై ఆరోపణలు చేశారు.

# ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందే

**విభజన చట్టంలోనే ఇది ఉంది**

**వైకాపా ఎంపి మిథున్ రెడ్డి డిమాండ్**

**న్యూఢిల్లీ,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వాలని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇది విభజన చట్టంలో ఇచ్చిన హామీయేనని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలూ ప్రత్యేక హోదా ఇస్తామన్నాయని తెలిపారు. సోమవారం మిథున్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... హోదాకు బదులు ప్యాకేజీ అన్నది సరికాదు, ప్యాకేజీ హోదాతో సరిపోదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో గతంలో టిడిపి ప్రభుత్వం ఒక పెద్ద తప్పిదం చేసిందని అన్నారు. కాఫర్ డ్యామ్ నిర్మాణం పూర్తికాకుండానే డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టారని మిథున్ రెడ్డి మండిపడ్డారు. వరద ఉధృతికి కాఫర్ డ్యాం దాటుకుని డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని చెప్పారు. ఈ నష్టాన్ని ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. అమరావతి నిర్మాణానికి ఇచ్చేది రుణ రూపంలో కాకుండా గ్రాంట్ రూపంలో ఇవ్వాలని కోరారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఆ ప్లాంటుకు సొంతంగా ఇనుప ఖనిజం గనులను కేటాయించాలని కోరారు. ప్రైవేటీకరణ ప్రక్రియను నిలిపి వేయాల్సిందిగా డిమాండ్ చేశారు. విశాఖపట్నం మెట్రో స్టేటస్ ఏంటో చెప్పాలని మిథున్‌రెడ్డి అడిగారు. చంద్రబాబు సూపర్ - 6 హామీలు రాష్ట్రంలో ఇచ్చారు. అవి సారీ - 6గా మారకూడదని విమర్శించారు. తన నియోజకవర్గంలోకి వెళ్తే తనను అడ్డుకుని దాడులకు పాల్పడ్డారని, వాహనాలను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇంతా చేసి తనపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు ఇలా ఉంటే, రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. మూలధన వ్యయం కోసం కేటాయించిన రూ. 11 లక్షల కోట్లను ఇతర అవసరాల కోసం ఖర్చు పెట్టవద్దని కోరారు. దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోనే ఆర్థిక వృద్ధి పెరుగుతుందని మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

**విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు**

**కమిషన్ రద్దు చేయాలని కెసిఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు**

**విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు**

**అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు**

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. 400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లెక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం | జులై | 30 | 2024



## ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

రెండ్రోజుల పాటు వైభవంగా వేడుకలు



**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

రెండ్రోజుల పాటు జరిగిన లాల్‌దర్వాజ బోనాలు ఎంతో వైభవంగా ముగిశాయి. యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని.. ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. ఇంటిల్లిపాది సల్లంగా చూడు తల్లి.. అంటూ.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుదరువులతో సిటీ బస్తీలన్నీ దద్దరిల్లాయి. ప్రతిష్టాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్‌లో లాల్ దర్వాజా బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి కోసం ప్రత్యేక ఘటం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను చెలించుకుంటున్నారు. మహంకాళి అమ్మవారికి బోనాలను భక్తులు సమర్శించారు. 23 ప్రధాన ఆలయాలో బోనాల జాతర ఘనంగా కొనసాగింది. బోనాల సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోసం అన్నదానాలకు ఏర్పాట్లు చేసారు. ఆలయాలన్నింటిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి..మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భారతమాత అమ్మవారి ఆలయం, మీరాలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయంతోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు సమర్పించారు. హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారికి మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లతో కలిసి పట్టు వస్త్రాలు అందించారు. మీరాలం మండి మహంకాళేశ్వర అమ్మవారికి మంత్రి జూపల్లి కృష్ణారావు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింహవాహిని అమ్మవారికి మంత్రులు శ్రీధర్‌బాబుతోపాటు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, లాల్‌దర్వాజా, మేకలబండ ప్రాంతంలో కొలువుదీరిన నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు అక్కన్న మాదన్న, సింహవాహిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## మాదిగలకు కేటినేట్‌లో చోటు కల్పించండి

సిఎం రేవంత్‌ను కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేలు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ టీ బ్రేక్ సమయంలో అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామ్యేల్, లక్ష్మీకాంతారావు, వేముల వీరేశం.. సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన తమ కమ్యూనిటీకి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. జనాభా పరంగా గణనీయ సంఖ్యలో ఉన్న తమకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని కోరుతున్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్‌ను రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ వివరించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రూ.3,500 కోట్లతో 145 కి.మీ పొడవుతో ఏర్పాటు చేయనున్న ఈ రైల్వే లైన్ రూట్ మ్యాప్‌పై సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సోమేశ్ కల్వకుంట్ల నమ్మిన బంటు

జిఎస్టీ స్కామ్‌పై..కాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

ఆయన సిఎస్ కాదు.. కల్వకుంట్ల ఫ్యామిలీకి నమ్మిన బంటు అని తెలంగాణ మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై తెలంగాణ కాంగ్రెస్ సెటైర్ వేసింది. జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌కుమార్‌పై కేసు, వాణిజ్య పన్నుల శాఖ ఫిర్యాదుతో సిసిఎస్‌లో కేసు నమోదు కావడంతో పాటు, ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితుడిగా పేరు అంటూ వార్త పత్రికల్లో వచ్చిన కథనాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేసింది. అలాగే ప్రజా ధనానికి కస్టోడియన్ గా ఉండాల్సిన మాజీ సిఎస్ ప్రజాధనం దోపిడీకి మార్గదర్శిగా మారారని కాంగ్రెస్ ÷ర్ అయ్యింది. జీఎస్టీ వసూళ్లలో ఏకంగా రూ.1000 కోట్ల గోల్ మాల్ స్కాం తాజాగా బట్టబయలయ్యిందని చెబుతూ తెలంగాణలో గడచిన పదేళ్లూ స్కామ్‌ల పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనమని టి కాంగ్రెస్ ఎక్స్ ద్వారా ఈ ఆరోపణలు చేసింది. తెలంగాణలో గడచిన పదేళ్లూ 'స్కామిలీ' పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనం' అని ఆరోపించింది.

# గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ

ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం
గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం
వందరోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
జర్నలిస్టులకు తక్కువ ధరల్లో ఇళ్ల నిర్మాణం
హౌజింగ్ సమీక్షలో చంద్రబాబు నిర్ణయం

**అమరావతి,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**



గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల హామీని నెరవేరుస్తూ గృహ నిర్మాణ శాఖ సమీక్షలో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు హౌసింగ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం సూచనలు, సలహాలు చేశారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం మంత్రి పార్ధసారథి మీడియాకు పలు కీలక విషయాలు వెల్లడించారు. గ్రామాల పరిధిలో పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇస్తామని అన్నారు. కొత్త లబ్ధిదారులకు ఈ విధానం అమలు చేయనున్నామని వివరించారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించాం. ఇళ్ల నిర్మాణమనేది ప్రభుత్వానికి హై ప్రయార్టీగా ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే వందరోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. వచ్చే ఏడాదిలోపు 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నాం. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులను పక్కన పెట్టేసింది. ఇళ్లు పూర్తి అయినా వైసీపీ ప్రభుత్వం పేమెంట్లు చెల్లించలేదు. ఇలాంటి బాధిత లబ్ధిదారులకు చెల్లింపులు జరపాలని చంద్రబాబు ఆదేశించారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లే అవుట్లని ఏర్పాటు చేస్తామని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం చేపట్టి.. తక్కువ ధరలకు ఇళ్లను నిర్మించి ఇస్తాం. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణశాఖకు అప్పగించాలనే అంశంపై చర్చ జరిగింది. ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను పూర్తి చేస్తాం. జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి.. మౌలిక సదుపాయాలను కల్పించలేదు.. మా ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ. 10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టింది. 2014 - 2019 మధ్య కాలంలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్ర నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు. గ్రామాల పరిధిలో పేదలకు 3 సెంట్లు, పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని.. కొత్త లబ్ధిదారులకు ఈ విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే-అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇళ్ల నిర్మాణమనేది తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంటుందని సీఎం చంద్రబాబు సమీక్షలో స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించలేదని.. అలాంటి చోట మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ.10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య కాలంలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్ర నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## పొలాలకు మీటర్లు పెట్టాలని చెప్పలేదు

విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టారన్న రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

రైతుల పొలాల్లో మీటర్లు పెట్టడానికి కేసీఆర్ ఒప్పుకోలేదని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం ఇచ్చే రూ.30 వేల కోట్లను కూడా వదులుకున్నట్లు తెలిపారు. విద్యుత్ మీటర్లపై సీఎం ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్, ఉదయ్ స్కీమ్ గురించే మాట్లాడుకున్నారని చెప్పారు. 2014కి ముందు మాత్రమే కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరిగింది. భారాస ప్రభుత్వంలో కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరగలేదు. పదేళ్ల భారాస పాలనలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం పెరిగింది. 2014లో రాష్ట్రంలో వ్యక్తిగత విద్యుత్ వినియోగం 1,196 కిలో వాట్లు. 2024లోఇది 2,349 కిలో వాట్లకు చేరింది. మా ప్రభుత్వంలోనే విద్యుత్ వినియోగం పెరిగింది. రూ.90 వేల కోట్లు పెట్టి విద్యుత్ సరఫరాను బలోపేతం చేశాం. వినియోగం ఆధారంగానే విభజన సమయంలో రాష్ట్రానికి విద్యుత్‌ను కేటాయించారు. రూ.24 వేల కోట్ల అప్పుతో విద్యుత్ రంగం మా చేతికి వచ్చింది. అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా చేయాలి? అప్పులు చేయకుండా నోట్లు ముద్రించాలా? అప్పులు చేస్తున్నామని అసెంబ్లీలో కేసీఆర్ ఆనాడే చెప్పారు. ఏదో కొత్త విషయం చెప్పినట్లు ఇప్పుడు పదేపదే అప్పులు చేశారు అంటున్నారు' అని జగదీశ్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముమ్మాటికీ సత్యహరిశ్చంద్రుడే అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు అని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సత్యహరిశ్చంద్రులు అయితే ఎందుకు విద్యుత్ జ్యుడిషియల్ కమిషన్‌కు అడ్డు వస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జగదీశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగతనం దొరికిపోయింది కాబట్టే రేవంత్ రెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని జగదీశ్ రెడ్డి నిలదీశారు. మా అధినేత కేసీఆర్ హరిశ్చంద్రుడే. రేవంత్ రెడ్డిలా సంచులు మోసే చంద్రుడు కాదు.. చంద్రుడికి సంచులు మోసి జైలుకు పోయింది రేవంత్ రెడ్డినే అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. నేను విద్యుత్ విషయంలో నిజనిజాలు మాట్లాడుతుంటే.. రేవంత్ రెడ్డినే వడివడిగా సభలోకి వచ్చి నాకు అడ్డు తగిలారు. సీఎం సభలో అడుగు పెట్టగానే తప్పుదోవ పట్టింది. కేసీఆర్ కాలు గోటికి మీరు సరిపోతారా..? కేసీఆర్ గురించి మాట్లాడింది రికార్డుల నుంచి తొలగించండి.. సభను హుందాగా నడిపించాలి. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల మీరు ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్లు అని జగదీశ్ రెడ్డి అధికారపక్షాన్ని నిలదీశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. భారాస ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు? ప్రతిపక్ష నేత హోదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది.

## మదనపల్లి ఘటనలో ముమ్మర దర్యాప్తు

సంబధిత అధికారులపై సస్పెన్షన్ వేటు
మాజీమంత్రి పెద్దిరెడ్డి పిఎ ఇంట్లో పలు ఫైళ్లు స్వాధీనం

**అమరావతి,జూలై29(పీపుల్స్ మోటివేషన్):**

అన్నమయ్య జిల్లాలో సంచలనంగా మారిన మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీసులో ఫైళ్ల దగ్ధం కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. కలెక్టరేట్‌లో ఫైళ్ల దగ్ధం అయిన కేసులో సంబంధిత అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. మాజీ ఆర్డీవో మురళితో పాటు ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌లను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ÷ళ్లు దగ్ధం ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్ గా ఉంది. సీఎం చంద్రబాబు సైతం అగ్ని ప్రమాదం అనంతరం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో కీలక ఫైళ్లు దగ్ధమై నప్పటికీ, సంబంధిత అధికారులు సకాలంలో స్పందించకపోవడంపై ఆయన సీరియస్ అయ్యారు. కీలక ÷ల్స్ కాలిపోవడంతో అత్యవసర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాలతో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అక్కడికి వెళ్లి పరిశీలించారు. నూతన సబ్ కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి ముందే మదనపల్లెలో ఈ ఘటన జరగడంపై ఉద్దేశపూర్వకంగా జరిగిందా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసులో సీఐ వలిబసును వీఆర్‌కు పంపారు. మరోవైపు మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్ల దగ్ధం దర్యాప్తు ముమ్మరం చేశారు. మదనపల్లె వన్ టౌన్ సీఐ వలిబసు విధులు సరిగా నిర్వహించలేదని ఆయనపై చర్యలు తీసుకున్నారు. దాంతో సీఐ వలిబసును వీఆర్‌కు పంపుతూ జులై 24 ఆదేశాలు జారీ కావడం తెలిసిందే. ప్లాన్ ప్రకారమే ఫైళ్లను కాల్చారని, ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని పోలీసులు భావించడంతో వైసీపీ నేతలు అప్రమత్తమయ్యారు. ఏపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ శశికాంత్‌పై నిఘా పెట్టిన పోలీసులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు హైదరాబాద్ అయ్యప్ప సొసైటీలోని అతడి నివాసంలో సోదాలు నిర్వహించారు. శశికాంత్ నివాసం నుంచి దాదాపు నాలుగు పెట్టెల నిండా ఫైళ్లను పోలీసులు ఏపీకి తరలించినట్లు సమాచారం. అందులో కీలక పత్రాలు ఉంటాయని భావిస్తున్నారు. సీఐ రమేశ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సోదాలు జరిగాయి. ఈ ఘటనలో రెవెన్యూ సిబ్బంది పాత్ర ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషాకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణ అధికారులు మదనపల్లెలోని ఆయన ఇంటికి వెళ్లి నోటీసులు అందించారు. నవాజ్ భాషా బెంగుళూరులో ఉండడంతో, నోటీసులు ఇచ్చిన విషయాన్ని కుటుంబసభ్యులు ఆయనకు ఫోన్ లో సమాచారం అందించారు. విచారణకు హాజరు కావాలని తెలిపారు. దగ్ధమైన ÷ళ్లలో చాలావరకు భూములకు సంబంధించినవేనని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. భూ అక్రమాలకు సంబంధించిన ఫైళ్లను కాల్చడం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అధికారులు అనుమాని స్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఓదెల సినిమా కోసం బోనం ఎత్తిన తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2. ఓదెల సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ అవ్వడానికి సిద్ధం అవుతుంది. అయితే హైదరాబాద్ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా చిత్రబృందం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో తమన్నా బోనం ఎత్తుకుని వస్తున్నట్లు పోస్టర్ ఉంది. కాగా ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో తమన్నా శివశక్తి అనే పాత్రలో నటిస్తుండగా.. మహదేవ్‌కు పరమభక్తురాలిగా కనిపించనుంది. ఓదెల సద్గుణ రక్షకురాలిగా ఇందులో కనిపించనుంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.








## డబుల్ ఇస్మార్ట్ నుంచి మరో పాట విడుదల

ఉస్తాద్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో ,కావ్య థాపర్ కథానాయికగా తెరకెక్కిన మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమా యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో వేగం పెంచుతూ రెండు పాటలను విడుదల చేసి సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేసింది. తాజాగా ఇప్పుడు ఈ చిత్రం మూడో సింగిల్ 'క్యా లప్డా' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్', సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత' అదిరిపోయే స్పందనను రాబట్టుకోగా ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'క్యా లప్డా' ప్రోమోతోనే మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. తాజాగా విడుదలైన పాట కూడా వాటిని మించేలా మంచి మెలోడియస్‌గా ఉంది. మణిశర్మ మార్క్ వినిపించింది. అంతేకాదు విజువల్స్ పరంగా పరి తన గురువు ఆర్జీవీని అట్టే దించేసినట్లు ఆ క్లోజప్ షాట్లు చూస్తే ఇట్టే తెలిసి పోతుంది. పాటలో రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ వండర్ ఫుల్‌గా కుదిరింది. ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ బాధ్యతను నిర్వర్తించారు.



## అభిమాని ఇంటిముందు అమితాబ్ విగ్రహం

### గూగుల్ గుర్తింపుతో వెలుగులోకి

బాలీవుడ్ విలక్షణ నటుడు అమితాబ్ బచ్చన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న సంగతి తెలిసిందే! కొందరు అభిమానులు ఆయనపై ప్రత్యేక అభిమానం చాటుకుంటారు. కోల్‌కత్తాలోని శ్రీ ధార్ రాయ్ రోడ్ ప్రాంతంలో ఆయనకు గుడి కూడా కట్టారు. ఇప్పుడు మరో అభిమాని ఆయనపై ఉన్న ప్రేమాభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నాడు. న్యూజెర్సీకి చెందిన గోపీసేథ్ దాదాపు రెండేళ్లక్రితం తన నివాసం ఎదుట అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాడు. రెండేళ్ల తర్వాత ఇది గూగుల్ గుర్తింపు పొందింది. పర్యాటక ప్రాంతంగా గూగుల్ దీనిని గుర్తించింది. ఈ విషయంపై గోపీసేథ్ ఆనందం వ్యక్తంచేశారు. 'మా నివాసం ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారింది. దానికి కారణమైన అమితాబ్ విగ్రహానికి ధన్యవాదాలు. గూగుల్ గుర్తింపు కారణంగా రోజురోజుకీ పర్యటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ విగ్రహాన్ని చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ఎంతోమంది ఇక్కడికి వస్తున్నారు. అమితాబ్ తమలో ఏవిధంగా స్ఫూర్తి నింపారో తెలియజేస్తూ పలువురు గ్రీటింగ్ కార్డులు వదిలివెళు _న్నారు. ఇక్కడికి వచ్చిన చాలామంది ఫ్యాన్స్ విగ్రహంతో ఫొటోలు, వీడియోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అలా మా ఈ ప్రాంతానికి మరింత ప్రజాదరణ సొంతమైంది' అని గోపీసేథ్ తెలిపారు. ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గోపీ న్యూజెర్సీలోని ఎడిసన్ సిటీలో నివాసం ఉంటున్నాడు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులకూ బచ్చన్ అంటే అభిమానం. అందులో భాగంగానే 2022లో తన ఇంటి ముందు అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటుచేశాడు. '1991లో తొలిసారి అమితాబ్‌ను కలిశా. అప్పటి నుంచి ఆయనకు వీరాభిమానిని అయ్యా. నా కుటుంబానికి ఆయన దేవుడితో సమానం. ఆయన నాలో ఎంతో స్ఫూర్తి నింపారు. అందుకే నా ఇంటిముందు ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశా' అని ఓ సందర్భంలో ఆయన తెలిపారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com